


**వి.ఎం.ఎస్.స్వాతి**

# పిల్లల తల్లి

తల్లీ —తండ్రీ సింగారించుకుంటుంటే పిల్లలకు అర్థమైపోయింది వాళ్ళెక్కడికో ప్రయాణం కడుతున్నారని.

'అమ్మా! నేనూ వస్తా...'

'నాన్నా ! నన్నూ తీసుకెళ్ళు ...!

'నోర్మూసుకు పడుండండి ఇంట్లోనే ! మేం వెళ్ళేచోటు కంతా మీరూ రావాలంటే ఎలా కుదురుతుంది ?' భార్యా పిల్లల్ని కసురుతుంటే నారాయణ కలగజేసుకుని...

'పోన్లేవే ! ముచ్చటపడుతున్నారు వాళ్ళు. స్కూలుకు సెలవులేగా ! మనతోపాటు తీసుకెళ్తే రిలాక్స్‌గా ఫీలౌతారు...' అన్నాడు.

'ఊర్కోండి ! మీకేం తెలీదు... వాళ్ళనలా ప్రతి దానికీ నెత్తికెక్కించుకుంటే మన మాటే వినరు...'

'అంత పెద్ద నాన్నపైనే అమ్మ ఎగురుతుందే ! ఇంక మన మనగా ఎంత?' అని పిల్లలు కూడబలుక్కుని బిక్కుబిక్కుమంటూ మరి మాట్లాడలేదు.

అక్కడక్కడ తెల్లబడుతున్న జుత్తుకు రంగేసింది. కాస్టీ స్నో, పౌడర్లు దట్టంగా అద్దింది ముఖానికి.

ముప్పై అయిదేళ్ళ వయస్సున్నా ఏ అయిదారేళ్ళు తక్కువగా అనిపించేలా తయారయింది.

హ్యాండ్ బ్యాగ్‌తో స్థూల కాయమైనా స్లిమ్‌గా కనిపిస్తోన్న భార్యను కళ్ళింతలు చేసుకుని చూశాడు నారాయణ.

'ఈ ఇద్దర్నీ కనేందుకే అంత తేలిగ్గా ఒప్పుకోలేదు నువ్వు ! నా బలవంతం మీదేగా ఈ ఇద్దరి నైనా. ఆపై పిల్లల్లేకుండా నేనే ఆపరేషన్ చేయించుకున్నాను.... స్వగతంతో నిట్టూర్చాడు. ఇంత షోకులాడి భార్యను పట్టుకుని తామెళ్ళిన పెళ్ళిచోట ఒకావిడ.

'నిర్మలా ! ఈ వయస్సులోనూ ఎంత కళగా కనిపిస్తున్నావో... ఇద్దరు పిల్లల తల్లిలా ఉన్నావా ? ఒక్క వెంట్రుకా నెరవలేదు....'

'నా బ్రెస్ట్ స్ట్రక్చర్ చెడిపోతుందని నా పిల్లలకు డబ్బాపాలే పట్టించాను. రాత్రులు వాళ్ళు లేచి ఏడుస్తున్నా నాకు సరిగ్గా నిద్ర లేకుంటే కళ్ళ కింద నల్లటి చారలు, ముఖం బలహీనంగా తయారవుతుందని లేచేదాన్నే కాదు.

అప్పుడు వాళ్ళ నాన్నే లేచి సముదాయించేవాడు. అలా నా ఆరోగ్యాన్నీ, గ్లామర్‌నూ కాపాడుకోబట్టే ఇంత అందంతో ఇప్పుడు మెరిసిపోతున్నాను. యూ నో ...' ఈ మాటలు పైకి అనలేదు కానీ, ఈ గూడార్థంతోనే భార్య విలాసంగా నవ్వుతూంటే నారాయణ మాత్రం భార్యను ప్రశంసించినావిడ కేసి చూస్తూలో లోనే 'మీ ఆయన ఉక్కు పిండంలా ఉన్నాడు కాబట్టే నీ పప్పులేం ఉడుకుతున్నట్లు లేదు. అదే ఈ నిర్మల హాస్బెండ్‌గా నేను పప్పుసుద్దను కాబట్టే ఈవిడ ఆడింది ఆట, పాడింది పాట అయిపోయి నీ కళ్ళకు ఈవిడ దేవతలా అగుపిస్తూందంటే జెలసీగా ఫీల్ కావామరి...' అనుకున్నాడు.

తనకూ ఓ జెల్ల తగిలించిందా మహాఇల్లాలు 'మీ ఆయనేమిటే మరీ అలా నోట్లో నాలిక లేని మనిషిలా '...

'మొదట్నుంచీ నేనింతేలేమ్మా ! లేనిపోని ఆడంబరాలు, మాటల్లో కోటలు నా ఒంటికి సరిపడవు....' మళ్ళీ అనుకున్నాడు నారాయణ.

తనకు సరిగ్గా వినపడకుండా ఆవిడకేదో సర్ది చెప్పింది శ్రీమతి.

ఆమె తప్పుకోగానే మరొకావిడ 'నీ పిల్లల్ని తీసుకు రావాల్సింది నిర్మలా ! నువ్వేమో మైనర్ పిల్లలా అలంకరించుకొచ్చావు...'

'మా బాగా అడుగుతున్నావ్ తల్లీ... ! ఇలా దీనికి గడ్డి కరిపిస్తే కానీ బుద్ధి రాదు....' అనుకుని

'మా పిల్లలకు ఒంట్లో బావోలేదు వదినా ! అందుకే తీసుకురాలేదు'...

'పోయినసారి కృష్ణవేణి పెళ్ళిలో కూడా ఇలాగే చెప్పావు. బయటి కొచ్చేప్పుడంతా వాళ్ళకు బావుండదా !'

ఇంక తప్పుకోలేనట్లు వెర్రి నవ్వు నవ్వేసింది నిర్మల 'భలే జోకు లేస్తావు వదినా !' అంది.

'నావి జోకులు కావు నిర్మలా ! నన్ను తిట్టుకున్నా ఫర్వాలేదు. నీ కన్నా పెద్ద దాన్ని, నీ మంచికే చెబుతున్నాను. పిల్లల్ని ఇంటికే పరిమితం చేయకూడదు. అది వాళ్ళ భవిష్యత్‌కే చేటు. పదుగురిలో వాళ్ళను తిప్పితేనేగా నీ పిల్లలుగా గుర్తింపు. సమాజంలో మెలిగే విధానం ఎలా మాట్లాడాలనేది వెంట తిప్పడం ద్వారానే నేర్పినట్లవుతుంది ! వాళ్ళను స్కూలుకు పంపడం లేదా ? ట్యూషన్‌కు వెళ్తున్నారు. సావాసగాళ్ళతో తిరుగుతున్నారు అంటావేమో. ఆ పరిధి వేరు. నీతో ఉండే పరిధి వేరు. ఎలా అలంకరించుకోవాలి, ఎలా బంతి భోజనాలు చేయాలి ఎలా మసలితే గౌరవం లభిస్తుంది.... ఇత్యాదులు అలవడాలంటే పిల్లల్ని నీతో తిప్పితేనే... వాళ్ళు నీ పక్కానున్నంత మాత్రాన నీ గ్లామర్ తగ్గిపోతుందనుకుంటే నీ మాతృత్వానికే అర్థం లేదు.స్త్రీకి అలంకరణ పై మోజు ఉండొచ్చు కానీ అందుకు పిల్లలు, భర్త అడ్డంకులుగా వారిని నిర్లక్ష్యం చేయడమే క్షమార్హం కాదు.

ఈ నేపథ్యంలో రేపు పిల్లలు పెద్దయ్యాక వాళ్ళ దృష్టిలో నీకు ప్రాధాన్యత ఉండదన్నా అతిశయోక్తికాదు...'

'హియర్ ! హియర్ !'

నిర్మల ముఖం మ్లానమైంది.

ఆమెను ఎదుర్కోవాలనుకున్నా ఆమె అబద్ధాలేం చెబుతోందని ?

ఒక్కొక్కరి మాటతో ఎదుటి వారిని ప్రభావితం చేస్తారు ?'

ఎన్నడూ లేనిది ఏమిటీ సంచలనం ?

తప్పు చేస్తూన్నట్లు గిల్టీ ఫీలింగ్ ...

ఇదే సందర్భమన్నట్లు తిరుగు ప్రయాణంలో భర్తకూ ధైర్యం వచ్చింది. చాలా మంది పిల్లల్లా ఆయన పిల్లలు అల్లరి చిల్లరి వాళ్ళు కాదు. తల్లి, తండ్రీ అంటే అభిమానం మెండుగా కలవాళ్ళు. వాళ్ళకు రిక్రియేషన్ పలువురి పరిచయాలు కావాల్నా ? పెద్దలుగా మనమే వాళ్ళకా అవకాశం కల్పించాలి ! వాళ్ళ అభివృద్ధి మనకేగా ఆనందదాయకం. కన్న వాళ్ళంతా ఏ ఏ స్టెప్స్ తీసుకుంటే వాళ్ళు ఎదగగలరో అలా నడుచుకోవాలి.

ఈ పెళ్ళికొచ్చేటప్పుడు ఇద్దరూ వస్తామన్నారా...? నువ్వు కసురుకోగానే సైలెంటయ్యారు ? నువ్వు గమనించాల్సిందక్కడే. వాళ్ళెంత బుద్ధిమంతులైతే తల్లీ, తండ్రీ అంటే భయభక్తులుంటే మారాం చేయలేదో.... అంత మంచి పిల్లలు కోరిన చిన్న కోరికను నువ్వు కాదనేది ?'

మౌనంగా అంతా ఆలకించిన నిర్మల ఇన్నాళ్ళుగా నేనెంత మూర్ఖంగా ఉన్నానో ఆలోచించానో అనుకున్నది —నా బిడ్డలకేం లోటు రానివ్వకుండా ఇకపై ... ఆ కంఠంలో స్థిరత్వానికి



కళ్ళు తెరిపించిందని రూఢీ అయింది.

'ఎంత సహేతుకంగా చెప్పినా, మందలించినా కొంత మంది ఆడవాళ్ళు దారికిరానంత మూఢత్వంలో ఉంటారు. పెళ్ళిలో ఆ మహాతల్లి చెప్పినంత మాత్రాన్నే నీలో మార్పు వచ్చిందంటే ఇది గర్వించదగ్గ విషయం.'

'మీ పొగడ్తకు అర్హురాలిని కానండీ ! మొదట్నుంచీ పద్ధతిలో నడుచుకొంటే ఇలా ఒకరి ద్వారానే వేలెత్తి చూపించుకోవాల్సినంత అవసరమొచ్చేదా ? తప్పులు మనుషులన్న వారు చేస్తుంటారు. అవి సరిదిద్దుకుని మళ్ళీ రిపీట్ కాకుండా చూసుకునేవారే ధన్యజీవులు !

ఈ ఉవాచ ప్రకారం నిర్మల మారిందనడానికి నిరూపణ బయట్నుంచి ఇంట్లో కాలు పెడుతూనే పిల్లల్ని పూర్తిగా దగ్గరకు తీసుకుంది.

మీకు స్కూలు లేనప్పుడు ఖాళీగా ఉన్నప్పుడు నాన్న గారూ —నేనూ ఎక్కడికెళ్తున్నా సరే మిమ్మల్ని వెంట తీసుకెళ్తాం ఇకపై ప్రామిస్... అంటూ వాళ్ళకు మాటిచ్చింది.

'మా అమ్మ మంచిది!' పిల్లలు ఎంతో సంబరపడ్డారు.

తల్లీ —పిల్లల ఆ సన్నిహితం నారాయణకు అపురూపంగా మనోహరంగా కని (అని)పించింది.

●

## "వారికి నామీద నమ్మకం ఉంది!"

అని అమీర్—షారూఖ్‌ఖాన్ల గురించి బాలీవుడ్ దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి అంటున్నారు. వాళ్ళిద్దరూ హీరోలుగా, ఐశ్వర్యారాయ్ హీరోయిన్‌గా ఆయన



తీయబోతున్న కొత్త చిత్రం గురించి వార్తలు వస్తున్నాయి. పైగా ఐశ్వర్య వద్దని అమీర్‌ఖాన్ అన్నాడని చెప్పుకున్నారు. ఆమె బదులు నందితాబోస్‌ను రికమెండ్ చేశాట్ట అమీర్. దానికి సంతోషి "ఐశ్వర్య ఆ పాత్రకు సరిగ్గా సరిపోతుందని ఎంపిక చేశాము. అమీర్ అన్న విషయాల గురించి విన్నవన్నీ వదంతులు. వారిరువురూ ఎప్పుడూ హీరోయిన్లను సిఫార్సు చేయలేదు. పైగా వారికి అభిమాననటి అంటూ ఎవరూ లేరు. పూర్తిగా ప్రొఫెషనల్ హీరోలు. ఐశ్వర్యతో అమీర్‌కేమీ సమస్య రాలేదు పనిచేసేటప్పుడు. అలాగైతే ఖాన్ చెప్పేవాడు కదా! నామీద, నా ప్రాజెక్ట్ మీదా వారికి బోలెడంత నమ్మకం ఉంది" అంటున్నాడు. చూద్దాం మరెన్ని వదంతులొస్తాయో!

## నటిని కావాలని లేదు!

అలనాటి నటి రాఖీ—ప్రముఖ దర్శకుడు, రచయిత గుల్జార్‌ల పుత్రిక మేఘనా గుల్జార్ అభిప్రాయమిది. నటించడం



మొదలెడితే ఇతరులందరి వేషాలూ నేనే యాల్సి వుంటుంది. నేను నేనుగా వుండదలిచాను కాబట్టి మా నాన్నగారికి అసిస్టెంట్‌గా చేరాను. దర్శకత్వం చేపట్టాను. 'హుతుతూ' చిత్రానికి ఆయనదగ్గర పనిచేయడం ఓ మంచి అనుభవం. కొన్ని దృశ్యాలింకా బాగా తీసి వుంటే బావుండేదనిపించింది. ప్రస్తుతం ఇంజనీరింగ్ చేస్తున్నాను. ఆ వర్కింగ్‌లోనైతే మైకును మాత్రమే చూడాలి. జనాన్ని కాదు. దానిక్కూడా కొత్తలో భయపడ్డాను కానీ, ఇప్పుడు అడ్జస్ట్ అయ్యాను" అంటూంది. ఈ నెలలో గృహిణి కాబోయే మేఘన డైరెక్టరుగా కొనసాగుతున్నది. ఆల్‌దబెస్ట్ మేఘనా!